



# కరపత్రం

SINCE 2014

గురువారం నవంబర్ 13 2025 | సంపుటి : 2 | సంచిక : 39 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




# మేడారంలో మంత్రుల పర్యటన

▲ పనులను పర్యవేక్షించిన మంత్రులు

▲ భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు



ములుగు,నవంబర్12 : మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

హైదరాబాద్,నవంబర్12 : వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్,

2 లో



## సిట్ విచారణకు హాజరైన నటుడు ప్రకాశ్ రాజ్

హైదరాబాద్: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో సినీనటుడు ప్రకాశ్ రాజ్ బుధవారం సాయంత్రం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణకు హాజరయ్యారు.

# ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

## ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



న్యూఢిల్లీ,నవంబర్12 : ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# కాళేశ్వరం పునరుద్దరణపై కసరత్తు

- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష



2లో..

హైదరాబాద్,నవంబర్12 : కాళేశ్వరం పునరుద్దరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.



## నాగార్జున కుటుంబంపై నా వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటున్నా

ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు.ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. “నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా” అని పేర్కొన్నారు.

## కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో విచారణ.. జనవరికి వాయిదా



హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది.

మిగతాది 2లో

## వీడిన ‘నాటు కోళ్ల’ మిస్టరీ



హన్మకొండ జిల్లా: నాటుకోళ్ల కేసులో ఎట్టకేలకు మిస్టరీ వీడింది. ఇన్సూరెన్స్ కోసమే ఓ రైతు.. కోళ్లను పొలంలో వదిలేసినట్లు పోలీసులు తేల్చారు. వరదలో రెడ్డిపురం ఫామ్‌లోని కోళ్లు కొట్టుకుపోయాయి.



2లో..

## బాంబు పేలుళ్లపై విమర్శలు అర్ధరహితం

సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి

సంగారెడ్డి,నవంబర్12 ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు.



## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

» యువత కొత్త ఆలోచనలతో రావాలి

» మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

హైదరాబాద్,నవంబర్12 యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు.

02



## మంత్రి కోమటిరెడ్డితో నాకు పంచాయితీ లేదు

- జాగృతి ఫ్లెక్సీలు తొలగించిన కాంగ్రెస్‌పై ఆవేదన
- మంత్రి పద్దతి మార్చుకోవాలి - కవిత సూచన
- కృష్ణా జలాల సమస్యపై ప్రభుత్వంపై విమర్శ
- ఆసుపత్రుల్లో సదుపాయాల లేమిపై ఆవేదన
- రైతుల పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- యూనివర్సిటీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

నల్గొండ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో తనకు ఎటువంటి పంచాయితీ లేదని(విభేధాలు) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. నల్లగొండలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు వాటిని తొలగించాయి.. ఇదేంటి అని ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కొమటి రెడ్డి తన పద్దతి మార్చుకోవాలని సూచించారు. జాగృతి కార్యకర్తలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడలేదని ఈ సందర్భంగా కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నల్గొండలో నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో కవిత పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత..‘నల్లగొండ జిల్లాకు కృష్ణా నది జలాలు గత 12 ఏళ్లలో పూర్తిస్థాయిలో అందాయో లేదో పాలకులు ఆలోచించుకోవాలన్నారు.

మిగతాద్ది 2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హల్‌చల్..

పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు!




హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పై కేసు నమోదైంది. మంగళవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా హల్‌చల్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. పోలీసులు చెప్పినా వినకుండా యూసుఫ్‌గూడ వద్ద ఓ ఫంక్షన్‌హాల్లోకి అనుచరులతో ఆయన దూసుకెళ్లారని ఫిర్యాదు అందింది. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

» భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు

» ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్12 : ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.



2లో..

# సమయపాలన పాటించని ప్రభుత్వ అధికారులు

-ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనం
-తృణమో.. ప్రాణమో సమర్పిస్తేనే పనులు



**కరపత్రం ప్రతినిధి మంథని,నవంబర్ 12:**
ప్రభుత్వ అధికారులు సమయానికి విధులకు రావలసి ఉన్నప్పటికిని ప్రతిరోజు కార్యాలయాలకు ఆలస్యంగా హాజరవుతున్నారు. ప్రభుత్వ జీతం తీసుకునే అధికారుల ఏ ఒక్కరు కూడా సమయపాలన పాటించడం లేదు. మంథనిలోని ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం 11 గంటలు దాటిన కూడా కార్యాలయాలకు చేరుకోవడం లేదు. ఉన్నత అధికారులు కూడా వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అంతేకాకుండా ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో అధికారులు టూర్ ల పేర్లు చెప్పి అమావాస్య పూన్నానికి తప్ప రోజు ఆఫీస్ కు రావడం లేదు. ఇక్కడ పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లను డిప్యూటేషన్లపై పంపి ఎక్కడో పనిచేస్తున్న వారిని ఇక్కడ డిప్యూటేషన్లపై తీసుకువచ్చారు. బుధవారం ఉదయం 11: 40గంటలకు కార్యాలయంలో స్వీపర్ తప్ప ఎవరూ లేరు. 11:45కి ఒక సూపర్వైజర్ వచ్చి కూర్చున్నారు. ప్రతి రోజు సిబ్బంది ఆలస్యంగానే ఆఫీస్ హాజరవుతున్నారని పని నిమిత్తం వచ్చేవారు తెలుపుతున్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో ఎల్లప్పుడూ ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తుంటాయి. ఏదైనా అవసరం నిమిత్తం ఉన్నతాధికారిని కలిస్తే కార్యాలయానికి వట్టి చేతులతో వస్తారా తృణమో.. ప్రాణమో తేవాలని మీకు తెలవదా అంటూ సాగదీయడంతో అవక్కవ్వడం వారివంతవుతుంది. పేరుకు సెలవు పెట్టినప్పటికిని మరసటి రోజు వచ్చి అటెండెన్స్ వేసుకునే కార్యాలయాలు సైతం మంథని లో లేకపోలేదు. ఇప్పటికైనా మంథని ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి జిల్లా ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తల్లిదండ్రులు ఆడపిల్లలను కచ్చితంగా చదివించాలి

– విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి
– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తల్లిదండ్రులు ఆడపిల్లలను కచ్చితంగా చదివించాలని, పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గర్ల్స్ స్కూల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల గురించి, విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ మద్రిపల్లి చందనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడపిల్లలను పనులకు పంపించకూడదని, విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలూ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అలాగే అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు,రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు. నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, ఏసిడిపిఓ సుచరిత, కేజీబీవీ కోఆర్డినేటర్ పద్మజ, సూపర్వైజర్ శంకరమ్మ, ఎల్సిపిఓ అంజయ్య, కేజీబీవీ ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది, ఐసిపిఎస్ చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సమావేశం








**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 12**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో తేదీ 12.11.2025 బుధవారం రోజున జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో, జమ్మికుంట రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం యొక్క రెండవ వార్షిక సర్వసభ్య సమావేశం జమ్మికుంట రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జి ఎన్ ఎన్ ఎస్ -కెవికే మాట్లాడుతూ ఎఫ్ పి వో కు ఉన్న అవకాశాల గురించి రైతులందరికీ తెలియజేయడం జరిగింది. అలాగే రానున్న రోజుల్లో సభ్యత్వం పొందిన ప్రతి రైతుకు స్మార్ట్ కార్డు ద్వారా ఎఫ్ పి వో లో ఇన్పుట్ అందించాలని, అంతే కాకుండా డిజిటల్ మార్కెటింగ్ చేసి లాభాలు పొందాలని, సంస్థ అభివృద్ధిలో సంఘ సభ్యులందరూ భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. అలాగే హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత మాట్లాడుతూ ఎఫ్ పి వో లో ప్రస్తుతం ఉన్న ఇన్పుట్ బిజినెస్ తో పాటు ఔటపుట్ బిజినెస్ చేసి లాభాలు పొందాలని, రైతులకు ఎలాంటి సలహాలు సూచన కావాలన్నా సంప్రదించవచ్చని అన్నివేళలా అందుబాటులో ఉంటామని చెప్పడం జరిగింది.
జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ఎఫ్ పి వో కి రబీ సీజన్ లో ఫర్టిలైజర్ రైతులందరికీ అందేలా ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. జమ్మికుంట రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్ మాట్లాడుతూ, సంఘ సభ్యులు అందరూ కూడా ఇన్పుట్ బిజినెస్ మన సంఘంలోనే చేయాలని, తక్కువ ధరలకు ఇన్పుట్ అందిస్తామని చెప్పడం జరిగింది. జమ్మికుంట రైతు ప్రగతి యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి సాగర్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక ను మహా సభలో సభ్యులందరికీ తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డా. ఎన్. వెంకటేశ్వర్ రావు, సీనియర్ శాస్త్రవేత్త & హెడ్ , కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, జమ్మికుంట రైతు ప్రగతి చైర్మన్, డైరెక్టర్స్, సి ఇ వో, అకౌంటెంట్ మరియు సంఘ సభ్యులు సుమారుగా 280 మంది పాల్గొనడం జరిగింది.

# ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ విజయపరంపర కొనసాగుతోంది . సుడా చైర్మన్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12**
ఇక్కడ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు అక్కడ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో విజయం.
రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతది.
సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం .
సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు , నగర సుందరీకరణ పనులు చేపడుతున్నాం .
ముందే తెలిపినట్టు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బ్యాంక్ సభ్యులు కాంగ్రెస్ నాయకులను గెలిపించారని చైర్మన్ ఎన్నికతో అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చిందని అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ దే అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో కూడా భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుస్తుందని రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి నుండి వెళ్లి జూబ్లీ హిల్స్ ఎన్నికలలో పనిచేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాలతో పాటు నగర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ల మరియు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ల సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులం,కార్యకర్తలం మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. సుడా నిధులతో పలు అభివృద్ధి , సుందరీకరణ పనులు చేపట్టామని రాజీవ్ చౌక్ సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు కూడలి సుందరీకరణ చేస్తున్నామని,ప్రధాన రహదార్లలోని డ్రైనేజీలపై వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేస్తామని అల్గునూర్ బ్రిడ్జి పై గార్డెన్ ఏర్పాటు చేస్తామని వీటితో పాటుగా అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ పరంపర కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,ఎండి చాంద్,అస్థపురం రమేష్,అనిల్ కుమార్,మిరాజ్,బషీర్,భారీ,ఆంజనేయులు,అష్రఫ్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా శరత్ కుమార్



**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శరత్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా పనిచేస్తున్న వై. శ్రీనివాస్ ఆన్ డ్యూటీపై ఇంటర్మీడియట్ బోర్డ్ కి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన శరత్ కుమార్ కు పలు కళాశాలల ప్రిన్సిపాల్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నార్థుల సేవలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

– 1664 రోజులుగా పేదలకు అన్నదాన సేవలు





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1664 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాజన్న ఆలయం వద్ద పేదలకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఒక్క పూటనైనా పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్, తోట రాజు, సగ్గ రాహుల్ పాల్గొన్నారు.


# ఫిడె వరల్డ్ కప్ చెస్ పోటీలకు అనూప్ కు ఆహ్వానం.





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12**
గోవాలో జరుగుతున్న ఫిడె వరల్డ్ కప్ జీనియస్ చెస్ అకాడమీ కోచ్ కంకటి అనూప్ కుమార్ కు ఆహ్వానం అందింది. సుమారు 84 దేశాలకు చెందిన టాప్ క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొంటుండగా సీనీయర్ క్రీడాకారుడు అనూప్ పోటీలకు హాజరుకావడం విశేషం. పోటీలకు వెళ్ళిన అనూప్ ఇండియా కు చెందిన పలువురు గ్రాండ్ మాస్టర్లను కలుసుకొని వారితో మాట్లాడారు. ఇండియాను చాంపియన్ గా నిలుపాలని కోరుతూ వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఫిడె పోటీలకు వెళ్ళిన అనూప్ ను జిల్లాకు చెందిన పలు క్రీడా సంఘాల భాద్యులు అభినందించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సద్గురు రాజమాత దేవి పుట్టినరోజు వేడుకలు.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న బండ్లమాంబ శ్రీ రాజమాత దేవి ఆలయంలో రాజమాత దేవి 80వ పుట్టినరోజు వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకములు, పాదపూజ, కార్తీకమాస సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది. గత 14 సంవత్సరాలుగా ఈ ఆలయంలో అమ్మగారి పుట్టినరోజు జరుపుకుంటూ భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని కోరిన కోరికలు తీర్చే మాతగా విరాజిల్లుతున్న ఆలయంగా పేరు ఉంది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ , మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నెంబర్లు మాతా కోటేశ్వరమ్మ, ఎల్లంకి ప్రభాకర్, ఎలిగేటి తుకారాం దీకొండ తిరుపతి, వల్లాల అంజన్న, చక్కిలం మారుతి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 13 2025

# అర్ధరాత్రి రాజన్న ఆలయాన్ని మూసివేయడం దారుణం

- మూసివేతపై ముందస్తు ప్రకటన ఎందుకు చేయలేదు
- సిపిఐ(ఎం) జిల్లా నాయకుడు ముక్తికాంత అశోక్




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి మూసి వేయడం దారుణమని సిపిఐ(ఎం) జిల్లా నాయకుడు ముక్తికాంత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి మూసి వేయడం వల్ల వ్యాపారులు, వసతి గృహాల యజమానులు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవనోపాధి దెబ్బతినే విధంగా తీసుకునే నిర్ణయాలు సహేతుకం కాదని అన్నారు. రానున్న మహాశివరాత్రి, సమ్మక్క%–%సారక్క జాతర ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి చర్యలు ప్రజలను భక్తులను ఆందోళన కలిగించిందని అన్నారు. మూసివేత పై స్థానికులతో ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసిన

- బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 12**
భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి గురించి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈనెల నవంబర్ 14వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు రన్ ఫర్ యూనిటీ లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కేంద్రంలో అధికారులు అనధికారులు విద్యార్థులు ప్రజలు పార్టీ నాయకులు ప్రముఖులు కుల సంఘ నాయకులు వ్యాపార వాణిజ్యులు వారు






మేధావులతో కలిసి భారీ ర్యాలీ(పాదయాత్ర) మెదక్ జూనియర్ కాలేజ్ నుండి ప్రారంభించి రాందాస్ చౌరస్తా వద్ద ముఖ్య నాయకులతో ప్రసంగించి ముగిస్తుంది. ఈ యొక్క ర్యాలీకి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లా కలెక్టర్ రావడం జరుగుతుంది. ఈ ర్యాలీలో అన్ని వర్గాలు సమన్యాయం చేస్తూ రాజకీయాలకు మతాలకు అతీతంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలను గుర్తుతెచ్చుకుంటూ వారి 150 సంవత్సరాల జయంతి సందర్భంగా ఈ యొక్క ర్యాలీని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జనగామ ప్రబారి నందా రెడ్డి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్ రెడ్డి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ జిల్లా నాయకులు బాలరాజ్ సిద్ధిరాములు యువమోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, శ్రీనివాస్, నవీన్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, శ్యామ్, ప్రవీణ్ రాజ్ మండల నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ లో కృష్ణవేణి విద్యార్థులకు పథకాలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 12:**




వరంగల్ లో గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ లో గోదావరిఖనికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సాధించినట్టు క్లబ్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. సీనియర్ బాలుర బ్రౌన్ బెల్ట్ స్పరింగ్, కాటా విభాగంలో టీ.జయసాయి చరణ్ బంగారు పతకం, అలాగే గ్రీన్ బెల్ట్ విభాగంలో టీ.సాయి వైష్ణవి స్పరింగ్ లో బంగారు పతకం, కటాలో ద్వితీయ, రజత పతకం, వైట్ కలర్ బెల్ట్ విభాగంలో సాయి రోషన్, కటాలో బంగారు పతకం, స్పరింగ్ లో కంస్య పతకం, సన్విత్ కటాలో ద్వితీయ పతకం, స్పరింగ్ లో కంస్య పతకం సాధించారు. టోర్నమెంట్ లో ఓవరల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. విజేతలను కరాటే మాస్టర్ పసునూటి చందు, తెలంగాణ చీఫ్ వి.చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులను, పాఠశాలల ఉపాధ్యాయులను స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ మంజుల శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి. టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు కోల రాజమల్లు

- జమ్మికుంట మండలశాఖ ప్రధానకార్యదర్శిగా పాక తిరుపతి.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 12**
జమ్మికుంట మండలంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని అన్ని పాఠశాలలు తిరుగుతూ ఉపాధ్యాయుల సమస్యలు సేకరించడం జరిగింది . దాంట్లో భాగంగా ప్రభుత్వము పెండింగ్లో ఉన్న ఐదు డి.ఏలు ప్రకటించడంతో పాటు నాణ్యమైన మెరుగైన పి.ఆర్సి ని వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ రంగ సమస్యలైన జి.పి.ఎఫ్ పెండింగ్ నిధులు సరెండర్ లీవ్స్ నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాలైన




పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులను విద్యకు దూరం చేసే కార్యక్రమాలను ప్రక్కన పెట్టాలని ఉపాధ్యాయులు విద్య బోధనకే అంకితమయ్యే విధంగా అవకాశం ఉండాలని పర్యవేక్షణ పేరుతోనే ఉపాధ్యాయుల పైన ఒత్తిడి పెంచే విధంగా విధానాలు రూపకల్పన మానుకోవాలని సూచించడం జరిగింది. అనంతరం జమ్మికుంట తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా పాక కుమారస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పేరు అవినాష్ జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి మరియు జమ్మికుంట మండల అధ్యక్షులు కొండపాక తిరుపతి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాలన్నీ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.
తెలంగాణ ఉద్యమానికి విశేష కృషి చేసిన అందేశ్రీ మరణం తెలంగాణ సాహిత్యానికి తీరని లోటని అవినాష్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# పోలంపల్లి లో బండి సంజయ్ సైకిల్ ల పంపిణి.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12**
పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు.స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగే మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయండి



**కరపత్రం ప్రతినిధి మంథని నవంబర్ 12**
42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు మరియు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు, ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ MPTC కలిపాక రవి BC SC ST JAC కో – ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ అడ్డగట్ల శ్రీధర్ వంగపండ్ల రాజయ్య యాదవ్ కనుకం మల్లన్న ముత్యాల రవికుమార్ నాయి భిక్షపతి గౌడ్,మిరియాల మల్లన్న వడ్డెర సంఘం మండల అధ్యక్షులుమంతెన రాకేష్ తిరుపతి రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్ మంత్రి రాజబాబు కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

# యోగా క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అభినందన

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12**
రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసనా క్రీడా పోటీలలో ఓవరాల్ చంపియన్షిప్ సాధించిన కరీంనగర్ జిల్లా క్రీడాకారులని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అభినందించారు. ఈనెల 9న రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపి అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచి 83 పాయింట్ల తో ఓరల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఈ పోటీలో ఐదుగురు స్వర్ణ పథకాలు నలుగురు రజత పథకాలు నలుగురు కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి



యోగాలో జిల్లా కీర్తిని దశాబ్దాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించడం విశేషం అన్నారు. మిగతా క్రీడలతో పోలిస్తే యోగ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని అన్నారు. జాతీయ స్థాయిలో సైతం జిల్లా క్రీడాకారులు పథకాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. రెండు దశాబ్దాలుగా జిల్లా యోగా అసోసియేషన్ క్రీడాకారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధమైన శిక్షణతోనే రాష్ట్రస్థాయిలో 16 సార్లు వరుస విజేతలుగా నిలుస్తు జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి గుంటి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ ,జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కోశాధికారి స్వరూప, చారి, కోచులు వి. కిష్టయ్య ,పి పి పి మల్లేశ్వరి ,ఏ .ఆనంద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట లో ఇంట్లోకి చొరబడి వృద్ధురాలీ బంగారు గొలుసు చోరీ




**కరపత్రం ప్రతినిధి అందోలు**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో సత్య సాయి కాలనీలో చైన్ స్నాచర్ ఇంట్లోకి చొరబడి వృద్ధురాలి కంట్లో కారం చల్లి ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన ఘటన జోగిపేటలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది వివరాల్లోకి వెలితే శంకరంపేట మానెమ్మ అనే వృద్ధురాలు తన కూతురు వెంకటలక్ష్మి ఇంట్లో నివాసం ఉంటుంది తల్లి కూతుర్లు ఇంట్లో ఉన్న సమయంలోనే ఇంట్లోకి దుండగుడు ప్రవేశించి వృద్ధురాలి కంట్లో కారం చల్లి దోచుకెళ్లారు. అడ్డుకోబోయిన వారిని తప్పించుకొని పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు కాసేపటికి వృద్ధురాలు ఇంటికి చేరుకున్న పోలీసులు జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఎస్సై పాండు విచారణ చేపడుతున్నారు.

# మహిళ మెడలోని పుస్తెలతాడు, నగదు అపహరణ

- కేసు నమోదు, దర్యాప్తు
- వేములవాడ పట్టణ ఇంచార్జ్ సీఐ శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
దంపతులను చంపుతామని బెదిరించి, భార్య మెడలోని 2.5 తులాల పుస్తెలతాడు,2000 రూపాయల నగదును దొంగలించిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ పట్టణ ఇంచార్జ్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి బుధవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి




మండలం అన్నారం గ్రామానికి చెందిన దేవుపల్లి భూధవ్వ, ఆమె భర్త చంద్రయ్య వచ్చారని, దర్శనం అనంతరం దంపతులు నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్లేందుకు తిప్పాపూర్ నుండి ఆటోలో ఎక్కి నాంపల్లి వైపు వెళు తుండగా,మరొక వ్యక్తి ఆటోలో ఎక్కడం జరిగిందని, నాంపల్లి కమాన్ వద్ద దంపతులు దిగగా, మరో వ్యక్తి కూడా అక్కడే దిగి నడుచుకుంటూ వెళుతున్న దంపతులను వెంబడించి చంపుతామని బెదిరించి భూదవ్వ మెడలోని 2.5 తులాల బంగారు పుస్తెలతాడు, 2000 రూపాయల నగదు లాక్కొని పారిపోయిడని భూదవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఎస్సై రామ్మోహన్ దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.